www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 15 నవంబర్ 2023
5
కాకినాడ



అగ్నిప్రమాదంలో రూ. 20 లక్షల ఆస్తి నష్టం

యు.కొత్తపల్లి : నాగులపల్లి పంచాయతీ ఉప్పరగూడెం గ్రామంలో మంగళవారం సంభవించిన అగ్ని ప్రమాదంలో రూ.20 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఉప్పరగూడెంలో ఉన్న తాటాకింటి వద్ద విద్యుత్ లైన్లకు కొబ్బరి ఆకులు తగలడంతో షార్ట్‌సర్క్యూట్ జరిగింది. మంటలు ఇంటికి వ్యాపించాయి. గంధం వెంకటరమణ, గంధం చెల్లారావు, గురాల శాంతమ్మ, కమిలి ముసలయ్య, కమిలి సరయ్య, కమిలి దుర్గమ్మ, పాకలపాటి శ్రీనులకు చెందిన ఆరు ఇళ్లు కాలిబూడిదయ్యాయి. సర్వం కోల్పోవడంతో బాధితులు కన్నీరుమున్నీరయ్యారు. తహశీల్దార్ ప్రసాద్ మటన్ స్థలాన్ని పరిశీలించారు. బాధితులకు స్థానిక ప్రభుత్వ బిల్డింగ్‌లో తాత్కాలిక పునరావాసం కల్పించామన్నారు. బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు.

1.91 లక్షల ఎకరాలకు సాగునీరు

సాగునీటి సలహామండలి సమావేశంలో మంత్రి చెల్లిబోయిన వేణుగోపాలకృష్ణ

ప్రజాశక్తి - కాకినాడ

సమర్ధ నీటి యాజమాన్య ప్రణాళికతో కాకినాడ జిల్లా పరిధిలోని వివిధ సాగునీటి వ్యవస్థల క్రింద ఉన్న మొత్తం లక్షా 91 వేల ఎకరాల పూర్తి ఆయకట్టుకు రబీ పంటల సాగుకు నీరు అందిస్తామని రాష్ట్ర బిసి సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కష్ణ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో కాకినాడ జిల్లా సాగునీటి సలహా మండలి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశాలు కలెక్టర్ డాక్టర్ కతికా శుక్లా అధ్యక్షతన జరిగాయి. ఈ సమావేశాలకు మంత్రి వేణు ముఖ్యఅతిథిగా, ఎంఎల్ఎలు కురసాల కన్నబాబు, పెండెం దొరబాబు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర స్థాయిలో ముఖ్య మంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రబీ పంటలకు పూర్తి స్థాయిలో సాగునీరు, ఆవాసాలకు తాగునీరు అందించాలని గైకొన్న నిర్ణయాల కనుగుణంగా ఫసలీ 1433, 2023-24 రబీ సీజనుకు జిల్లాలోని పంటలకు సాగునీరు అందించే ప్రణాళికను సలహా మండలి సమీక్ష, ఆమోదం కోసం ప్రవేశపెట్టాలని ఇరిగేషన్ ఎస్ఇని కోరారు. ఈ మేరకు కాకినాడ జిల్లా పరిధిలో వివిధ సాగునీటి వ్యవస్థల క్రింద నీటి సరఫరాకు రబీ ప్రణాళికలను ఇరికేషన్ ఎస్ఇ జి.శ్రీనివాసరావు మండలికి వివరించారు. ఈ సందర్భంగా గోదావరి తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టాల పరిధిలోని మొత్తం ఆయకట్టు 8.87 లక్షల ఎకరాల ఆయకట్టుకు 91.35 టిఎంసిల సాగునీరు అవసరం ఉండగా, 82.49 టిఎంసిల నీటి లభ్యత ఉందన్నారు. సుమారు 10 శాతం నీటి కొరత ఉందని ఆయన తెలిపారు. వారాబంది విధానం, క్రాస్ బండ్‌లు, డీజెల్ ఇంజన్లతో లిఫ్టింగ్, మందస్తు వరి నాట్లు ద్వారా ఈ కొరతను అధిగమించి మొత్తం ఆయకట్టుకు నీరు అందించేందుకు ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా కాకినాడ జిల్లాలో తూర్పు డెల్టా పరిధిలోని లక్షా 5 వేల ఎకరాలు, పిఠాపురం బ్రాంచి కెనాల్ పరిధిలోని 32,500 ఎకరాలు పూర్తి ఆకట్టు మేరకు సాగునీటి సరఫరాకు ప్రతిపాదిస్తున్నామన్నారు. పిబిసి పరిధిలో 22,260 ఎకరాల్లో వరి సాగుకు, 10,240 ఎకరాల మెట్ట, శివారు ఆయకట్టులో అపరాలు సాగుకు ప్రతిపాదించామన్నారు.

ఏలేరు రిజర్వాయర్‌లో ప్రస్తుతం 11.31 టిఎంసిల నీటి నిల్వ ఉండగా, ఇందులో 4.50 టిఎంసిలు విశాఖ నగర తాగునీటి అవసరాలు, స్టీల్ ప్లాంట్ అవసరాలకు, మరో 4.5 టిఎంసిలు డెడ్ స్టోరేజి నిమిత్తం కేటాయించామన్నారు. మరో 2.31 టిఎంసిలు ఏలేరు వ్యవస్థలోని 53 వేల ఎకరాలలో రబీ పంటలకు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఇందులో 28 వేల ఎకరాల్లో వరి సాగుకు, 25 వేల ఎకరాలలో అపరాల పంటలకు సాగునీరు అందించాలని ప్రతిపాదించామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వేణు

అనంతరం జరిగిన చర్చలో గోదావరి నదికి ఎగువ నుండి నీరు చేరే సూచనల దష్ట్యా రబీ పంటలకు సాగునీటి ఎద్దడి లేకుండా నివారించేందుకు, పోలవరం బారేజిలో గేట్లు దింపి, కనీసం 20 టిఎంసిల నీటిని నిల్వ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాలని ఎంఎల్ఎ కురసాల కన్నబాబు చేసిన ప్రతిపాదనను మండలి ఏకగ్రీవంగా ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించాలని తీర్మానం చేసింది.

ఏలేరులో డెడ్ స్టోరేజి స్థాయిని 4.5 టియంసిలకు బదులు 2 టిఎంసిలకు తగ్గించి, ఈ మేరకు వీలైనంత మెట్ట, శివారు ఆయకట్టులో అపరాలకు బదులు, వరి సాగుకు అవకాశం కల్పించాలని పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు, రైతు ప్రతినిధులు చేసిన విజ్ఞప్తికి మండలి సానుకూలంగా స్పందించి ఈ మేరకు ప్రతిపాదనలు సవరించాలని ఇరిగేషన్ ఎస్ఈని కోరింది.


అందుబాటులో ఉన్న నీటితో రబీ పంటలను సజావుగా, సకాలంలో 2024 మార్చి 31వ తేదీలోపున పూర్తి చేసుకునేందుకు, రైతులు డిశంబరు 31 లోగా నాట్లు పూర్తి చేసుకోవాలని, ఖరీఫ్ ఆలస్యమైన రైతులు పంటకాలం కలిసి వచ్చేందుకు డిశంబరు 10వ తేదీ లోపున వెదజల్లే పద్దతిలో నాట్లు వేసుసువాలన్నారు. ఈ మేరకు ఆర్‌బెకె స్థాయిలో విస్తత రైతు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సాగునీటి సమర్ధ వినియోగం కొరకు 2024 జనవరి చివరి వారం నుండి వంతుల వారీ వారాబంది విధానాన్ని అమలు చేయాలన్నారు. ఏ భూములకు ఏప్పుడు నీరిచ్చేది స్పష్టంగా షెడ్యూల్ రూపొందించి రైతులందరికీ సమగ్ర అవగాహన కల్పించాలని ఆమె కోరారు. రబీ పంటలకు సాగునీటి సరఫరా ప్రారంభానికి ముందే ఆక్వా అవసరాల కొరకు నీటిని నిలుపుకోనే ప్రక్రియను పూర్తి చేసి, నిలుపుచేయాలని ఆదేశించారు.

సమావేశంలో రబీ సాగునీటి విడుదలకు ముందు నీటి పారుదల సమస్యల నివారణకు తూర్పు డెల్టా పరిధిలో 45.97 లక్షలతో 4 పనులు, కాకినాడ డ్రెయినేజీ డివిజన్ పరిధిలో రూ.41.12 లక్షల నిధులతో 12 పనులు , ఏలేరు డివిజన్ పరిధిలో రూ.48.02 లక్షలతో 9 పనులు వెరసి మొత్తం రూ.1.45 కోట్ల డిఎంఎఫ్ నిధులతో 25 పనులను మంజూరు చేశామన్నారు. అలాగే 5 లక్షల లోపు పనులను నామినేషన్ పద్ధతిపై రైతు సంఘాలే నిర్వహించుకునేందుకు మండలి ఆమోదం తెలిపింది. సమర్ధ సాగునీటి సరఫరా కొరకు ఈ రబీలో 42 ఆయిల్ ఇంజన్లు, 30 క్రాస్ బండ్లు, 8 షట్లర్లు, స్లూయిస్ ల ఏర్పాటు 31 డీసిల్టింగ్, వీడ్ రిమూవల్ పనులు, ఒక ఐడిసి పని ప్రతిపాదించామన్నారు. మంత్రి వేణు మాట్లాడుతూ రైతు సంక్షేమం దష్టిలో ఉంచుకుని రబీలో పూర్తి విస్తీర్ణానికి సాగునీరు అందించాలనే ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందుకనుగుణంగా ఇరిగేషన్, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో జెసి ఎస్.ఇలక్కియ, వ్యవసాయ శాఖ జేడి ఎన్.విజయ్ కుమార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు లంక ప్రసాద్, రాష్ట్ర సలహా మండలి సభ్యులు త్రినాధరెడ్డి, వ్యయసాయ సలహ మండలి సభ్యులు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుల గణన

మంత్రి చెల్లుబోయిన వేణు

ప్రజాశక్తి - కాకినాడ



రాష్ట్రంలో బుధవారం నుంచి సమగ్ర కుల గణన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఈ నెల 15 నుంచి చేపట్టే వివరాలను వివరించారు. ఏప్రిల్ 11న జ్యోతీభాపూలే జయంతి సందర్భంగా 139 బిసి కులలాతో పాటు, ఎస్‌సి, ఎస్‌టి, మైనాటీ వర్గాలు, ఉన్నత వర్గాలలో పేదరికంలో మగ్గుతున్న కులాలను గుర్తించి వారి సంక్షేమం, అభ్యున్నతి ప్రణాళికల రూపకల్పన చేపట్టేందుకు రాష్ట్రంలో సమగ్ర కుల గణన కార్యక్రమ నిర్వహణకు సిఎం సంకల్పించారన్నారు. ఈ ప్రక్రియ ఈనెల 15 నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో తొలుత 5 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో పైలెట్ ప్రాతిపదికన ఈ కార్యక్రమాన్ని చేపట్టి, నిర్వహణ, విధాన పరమైన అంశాలను క్రోడీకరించి రాష్ట్రమంతటా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తామని తెలిపారు. జెసిలు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారన్నారు. ఈ నెల 15, 16 తేదీలలో అన్ని జిల్లా కేంద్రాల్లో అన్ని కులాలకు చెందిన పెద్దలు, మేధావులు, కుల సంఘాల ప్రతినిధులు సంఘాల నేతలు, ప్రతినిధుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 చోట్ల ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నామని, ఈ నెల 17న రాజమహేంద్రవరం, కర్నూలులో, 20న విశాఖపట్నం, విజయవాడలో, 24న తిరుపతిలోను ఈ సదస్సులు జరుగతాయని తెలిపారు. ఈ సమగ్ర కుల గణన కార్యక్రమంలో అన్ని కులాల, వర్గాల ప్రజలు చైతన్యవంతంగా పాల్గొనాలని కోరారు.

రసాభాసగా టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - పిఠాపురం

నియోజకవర్గ టిడిపి, జనసేన సమన్వయ కమిటీ సమావేశం రసాభాసగా ముగిసింది. ప్రారంభంలో సజావుగా సాగిన ఆత్మీయ సమావేశం నాయకుల సమన్వయ లోపంతో చివరి అంకానికి చేరుకునే సరికి ఒక్కసారిగా వేడెక్కింది. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న టిడిపి జనసేన సమన్వయ సమావేశాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థల ఆవరణలో పిఠాపురం టిడిపి జనసేన సమన్వయ సమావేశం మాజీ ఎమ్మెల్యే వర్మ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం మొదలు అయినప్పటినుండి అధికార పార్టీని గద్దె దించడమే లక్ష్యంగా ఈ ఆత్మీయ సమావేశం సాగిస్తున్నామని ఇరువురు నాయకులు తెలిపారు. ఇరు పార్టీలకు చెందిన నేతలు వారి పాలసీలను వివరించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇరువురి నాయకుల మధ్య మాటమాట పెరిగింది.దాంతో జనసేన ఉదయ శ్రీనివాస్ వర్గం కుర్చీలు విసిరి ఆత్మీయ సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు.ఏది ఏమైనా మొదటి ఆత్మీయ సమావేశం మీకు మీరే మాకు మేము అన్నట్టుగా ముగిసింది.

పాదగయలో కార్తీక సందడి

ప్రజాశక్తి - పిఠాపురం

పిఠాపురం పాదగయ క్షేత్రంలో కార్తీక మాస సందడి మొదలైంది. తొలి రోజు మంగళవారం పెద్ద సంఖ్యలో భక్తులు ఉమా కుక్కుటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో మహిళలు పాదగయ పుష్కరిణిలో స్నానాలు ఆచరించి, కార్తీక దీపాలు వెలిగించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఆగంటి ప్రభాకర్, ఇఒ శ్రీనివాసరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. పుష్కరిణి చుట్టూ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. అలాగే పట్టణంలో ఉన్న కుమార స్వామి, ఉమా సోమేశ్వర స్వామి, సకలేశ్వర స్వామి ఆలయాలను యాత్రికులు సందర్శించారు.

పలుచోట్ల 'జగనే ఎందుకు కావాలి'

ప్రజాశక్తి - యంత్రాంగం



కరపత్రాలు అందిస్తున్నయు.కొత్తపల్లి మండలం అమీనాబాద్ సర్పంచ్ మణికంఠ

జిల్లాలో పలుచోట్ల జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. **తాళ్లరేవు** మండలం జార్జిపేటలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం రెడ్డి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.అనుపమ ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ లబ్ధిని వివరించారు. వైసిపి మండల అధ్యక్షులు కాదా గోవింద్ కుమార్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు తెలిపారు. అనంతరం ఎంఎల్‌కె.నగర్ కుళాయి ట్యాంకు వద్ద వైసిపి జెండాను స్థానిక నాయకులు రెడ్డి నాగు ఆవిష్కరించారు. స్థానిక నాయకులు, విశ్రాంత జాయింట్ డైరెక్టర్ పెట్ల సూర్యనారాయణ రాజు,శాంతకుమారి, రమేష్, సతీష్, చోడి నరసింహమూర్తి, వీరబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రౌతులపూడి** మండలం ఎస్ఎన్.పట్నంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జి.రమణమ్మ, జడ్‌పిటిసి సభ్యులు గొల్లు లక్ష్మణమూర్తి పాల్గొన్నారు. ఇంటింటా తిరిగి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. వైసిపి నాయకులు సింగంపల్లి చిట్టిబాబు, వైసిపి మండల అధ్యక్షులు జె.శ్రీను, చేనేత సంఘం నాయకులు పి.నానాజీ తదితరులు పాల్గొన్నారు. **కోటనందూరు** అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. మంగళవారం భీమవరపుకోట సర్పంచ్ జగటాల వీరబాబు, ఎంపిటిసి సభ్యులు కొత్తపల్లి మాణిక్యాలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి, గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. ఎన్నికల హామీలను 95 శాతం అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వం మంచి చేస్తేనే మళ్లీ ఓటు వేయాలని కోరారు. ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూడలేక టిడిపి నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. తుని నియోజకవర్గంలో యనమల సోదరులు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. అనంతరము గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిఇప లగుడు శ్రీనివాస్, తుని మార్కెట్ యార్డ్ చైర్మన్ మాకినీడు బాబు, వైస్ చైర్మన్ వెలగా వెంకటకృష్ణాజీ, లాలం బాబ్జి, వైసిపి మండల కన్వీనర్ చింతకాయల చినబాబు పాల్గొన్నారు. **యు.కొత్తపల్లిలో** అమీనాబాద్‌లో సర్పంచ్ నక్క మణికంఠ ఆధ్వర్యంలో జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్, ఉప్పాడ సర్పంచ్ ఉమ్మడి మేరీ జాన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** పట్టణంలోని సత్తెమ్మ కాలనీలో జగనే ఎందకు రావాలి కార్యక్రమాన్ని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, నియోజకవర్గ పరిశీలకులు గిరజాల బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసిమంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **కాకినాడ** 9వ డివిజన్‌లో మంగళవారం ప్రభుత్వ పథకాల లబ్ధికి సంబంధించిన ప్రచార బోర్డులను ఎంఎల్ఎ చంద్రశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. వై ఎపి నీడ్స్ జగన్ పేరుతో నిర్వహిస్తోన్న ఈ కార్యక్రమంలో అక్కడకు వచ్చిన లబ్ధిదారులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, వైసిపి నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, కార్పొరేషన్ కార్యదర్శి ఎం.ఏసుబాబు, పలువురు అధికారులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. **కరప** మండలం కొంగోడులో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి పెంకె శ్రీలక్ష్మి పాల్గొన్నారు. సర్పంచ్ నక్కా అప్పలస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు యాళ్ళ సుబ్బారావు, వైసిపి మండల అధ్యక్షులు చింత ఈశ్వరరావు, మండల కన్వీనర్ కాదా వెంకటేశ్వరరావు, వ్యవసాయ మండల వ్యవసాయ సలహాసంఘం అధ్యక్షులు కోట వెంకటేశ్వరరావు, ఎంపిటిసి అనంతలక్ష్మి, మాజీ సర్పంచ్ గంగారావు, అధికారులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా చిల్డ్రన్స్ డే

ప్రజాశక్తి - యంత్రాంగం



సామర్లకోట బచ్చుఫౌండేషన్ స్కూల్‌లోబాలలదినోత్సవం

జిల్లాలో బాలల దినోత్సవం వివిధ పాఠశాలల్లో ఉత్సాహంగా జరిగాయి. **కాకినాడ రూరల్** తూరంగి అల్లూరి సీతారామరాజు కాలనీలో అల్లూరి బాలల సంఘం ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ సిహెచ్.విజయ ఆధ్వర్యంలో చిన్నారులకు పోటీలను నిర్వహించారు. మాజీ సర్పంచ్ బలగం ప్రసన్నకుమార్, అల్లూరి సీతారామరాజు కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు పొట్నూరి జయప్రకాష్ తదితరులు మాట్లాడారు.అనంతరం బలగం ప్రసన్నకుమార్ చేతులమీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వేపాడ శ్రీను, టి.సుబ్బారావు, కె.నరసింహమూర్తి సిహెచ్.అజయ్‌కుమార్, సిహెచ్.ధర్మశాస్త, అంగన్‌వాడీలు సిహెచ్.విజయ, కె.శుభజ్యోతి, వీరవాణి, కె.లక్ష్మి, బి.దుర్గ పాల్గొన్నారు. **తాళ్లరేవు** ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పలురకాల వేషధారణలతో అలరించారు. వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం మెరిట్ విద్యార్థులకు హెచ్ఎం కిషోర్ ఆధ్వర్యంలో బహుమతులు అందించారు. **సామర్లకోట రూరల్** బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్‌లో బాలల దినోత్సవాన్ని హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్, వక్తత్వ, వ్యాస రచన పోటీలు, ఫాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు.విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. **కరప** మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలోని కార్యాలయాల్లోని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామారావు పాల్గొన్నారు. సైన్స్‌పై అవగాహన కల్పించారు. హెచ్ఎం అరవ శ్రీనివాస్, సర్పంచ్ ఆశాజ్యోతి, లైబ్రెరియన్లు పాల్గొన్నారు. **కాకినాడలోని** అడ్వాన్సుడ్ ఫౌండేషన్ స్కూల్లో దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పైడా చారిటీస్ పైడా వెంకటరమణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ ఎన్.సాయి, ఎన్.సుజాత, నేతల నూకరాజు, ప్రిన్సిపల్ అనురాధ తదితరులు పాల్గొన్నారు. **పిఠాపురం** పట్టణంలోని స్థానిక హార్వెస్ కాన్సెప్ట్ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్లో బాలలుఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్స్ సత్యానంద రెడ్డి, సత్య మోహన్‌రెడ్డి బాలల దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. **రౌతులపూడి** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను. ప్రైవేటు పాఠశాలల లోను మంగళవారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి- పెద్దాపురం

విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకో వాలని పలువురు న్యాయవాదులు అన్నారు. మంగళవారం స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్లో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 7వ అదనపు జిల్లా జడ్జి చంద్రమౌళీశ్వరి ఆదేశాల మేరకు న్యాయవాదులు విద్యార్థులకు చట్టాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ప్యానల్ న్యాయవాది మడికి రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. న్యాయవాదులు ఎస్.దుర్గారావు, ఎస్.విశాలాక్షి, గణేష్ పలు చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయవాది అత్తిలి ప్రభూజీ గుడ్ టచ్ బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో హెచ్ఎం శ్రీదేవి, పారా లీగల్ వాలంటీర్లు సూర్యనారాయణమూర్తి, వెంకటలక్ష్మి, రెహ్మాన్, మాసా చందు, దేవి, సామాజిక కార్యకర్త ఎన్.అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

మాజీ చైర్మన్ రామ్‌కుమార్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - అన్నవరం



దుప్పట్లు అందిస్తున్న రోహిత్ తదితరులు

అన్నవరం దేవస్థానం మాజీ చైర్మన్ ఐవి.రామ్‌కుమార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం పలువురు ఘనంగా నివాళులర్పించారు. కొండ దిగువన ఉన్న బంగ్లాలో ఆయన కుమారుడు ప్రస్తుత చైర్మన్ ఐవి.రోహిత్ సమక్షంలో ఉద్యోగులు, అభిమానులు, గ్రామస్తులు రామ్ కుమార్ చిత్రపటానికి పూలు జల్లి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు శాంతి వర్ధిని మానసిక వికలాంగుల బాల బాలికలకు అన్నదానం చేశారు.

చిరుమువ్వలు బాలల సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు శ్రీమతి నామన వెంకాయమ్మ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రజాశక్తి ప్రచురించిన 'చిరుమువ్వలు బాలల సంచిక'ను ఇన్‌ఛార్జి హెచ్ఎం ఎం.కిషోర్ ఆవిష్కరించారు. పిల్లల చేత పిల్లల కొరకు రచనలు, చిరుమువ్వల సందడి, ఐకమత్యం ,స్నేహం వంటి శీర్షికలు, పట్టుదల, ఉపాయం, విత్తు మంచిదే, కనువిప్పు వంటి చిన్నారులను అలరించే చక్కటి కథలు ఈ పుస్తకంలో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి విలేకరి గుత్తుల మల్లేశ్వరరావు అకాడమిక్స్‌లో టాపర్స్‌గా నిలిచిన 25 మంది విద్యార్థులకు, ఐదుగురు ఉపాధ్యాయులకు చిరుమువ్వలు సంచికను అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

.ఓటరు నమోదుకు 464 దరఖాస్తులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో కొత్తగా ఓటరు నమోదుకు 464 దరఖాస్తులు వచ్చాయని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్‌డిఒ జె.సీతారామారావు తెలిపారు. మంగళవారం ఆర్‌డిఒ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితాలో మార్పులు, నూతన ఓటరు నమోదులు, తొలగింపుల వివరాలను వివరించారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి సభ్యులు జి.సూరిబాబు, రంది సత్యనారాయణ, నీలపాల సూరిబాబు పాల్గొన్నారు.

ఆర్‌బిఎల్ కార్యకలాపాలు ప్రారంభం


ప్రజాశక్తి - కాకినాడ



బ్యాంకును ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ ద్వారంపూడి

కాకినాడలో ఆర్‌బిఎల్ కార్యకలాపాలను కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌బిఎల్ క్లస్టర్ హెడ్ వెంకట రాజ్ మాట్లాడారు. మహారాష్ట్ర కోలాపూర్ లో 1942లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా 530 బ్రాంచీలు 1200 బిజినెస్ కరస్పాండెంట్ కలిగివున్న అతి పెద్ద బ్యాంకు ఆర్‌బిఎల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, వైసిపి సిటీ అధ్యక్షులు సుంకర శివ ప్రసన్న, కాకినాడ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి శేఖర్, మార్కెటింగ్ మేనేజర్ కె.విజయ్‌కుమార్, కాకినాడ మేనేజర్ నాగభూషణం, సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - యంత్రాంగం



పెద్దాపురంలో గ్రంథాలయ వారోత్సవాల ర్యాలీ

గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. **సామర్లకోట** శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి వైసిపి నాయకులు దవులూరి సుబ్బారావు, మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి బందిల రత్నమణి అధ్యక్షతన వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసిన నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్‌మోసెస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. **పెద్దాపురం** స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వారోత్సవాలను ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ సభ్యులు జీను మహేష్ బాబు, గ్రంథాలయ అసిస్టెంట్ డైరెక్టర్ వేములపల్లి రవికుమార్ పరిశీలించారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు, మహాత్మా గాంధీ మున్సిపల్ స్కూల్ హెచ్ఎం ఎంఎల్.శివజ్యోతి,సిబ్బంది పాల్గొన్నారు. ఈ వారోత్సవాలను మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసీ మంగతాయారు ప్రారంభించారు. **యు.కొత్తపల్లి** మండలం ఉప్పాడ గ్రంథాలయంలో బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన నిర్వహించారు. సచివాలయ కన్వీనర్ ఉమ్మడి జాన్, మత్స్యశాఖ అధికారి కె.రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రంథాలయ అధికారి టి.నళినిప్రియ పాల్గొన్నారు. **పిఠాపురం** శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పిఠాపురం పురపాలక సంఘం కో-ఆప్షన్ సభ్యులు గండేపల్లి బాబి పాల్గొన్నారు. 14వ వార్డు కౌన్సిలర్ నల్ల రమణమ్మ భారత్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ గట్టి శ్రీకష్ణదేవరాయలు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల వేషదారణలు అలరించాయి. **శంఖవరం** శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన వారోత్సవాలు ఎంపిపి పాఠశాల హెచ్ఎం కుర్రే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులిర్పంచారు. గ్రంథాలయాధికారి చెవల ప్రియాంక, ఉపాధ్యాయులు దేవుళ్ళు, వెంకటేష్, దాసరి శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు

ఎంఎల్ఎ వద్ద సమస్యల ఏకరువు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్



పథకాలను వివరిస్తున్న ఎంఎల్ఎ జ్యోతుల

జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు వద్ద పలువురు సమస్యలను ఏకరువు పెట్టారు. కాట్రావులపల్లిలో నిర్వహించిన జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొన్నారు. తొలుత పథకాల బోర్డును ఆయన ప్రారంభించారు. అనంతరం వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ సిలిండర్ పేలి 3వ తరగతి చదువుతున్న పోకల నవ్య రితిక తీవ్ర గాయాలతో రాజానగరం ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. తన కుమార్తెకు సాయం అందించాలని తల్లి వెంకటలక్ష్మి ఎంఎల్ఎ వద్ద వాపోయింది. ఆమెకు ఎంఎల్ఎ భరోసానిచ్చారు. అలాగే పైపులను సరిగా లేక నీటి కోసం అవస్థలు పడుతున్నామని మహిళలు ఆయనకు తెలిపారు. డ్రెయినేజీ పూడికతీత పనులు జరగట్లేదని, తీవ్ర దుర్వాసన వస్తుందని తెలిపారు. ఈ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఎంఎల్ఎ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట రవి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాబు, సర్పంచ్ పిట్ట సుగుణరావు, ఉపసర్పంచ్ బండారు రాజా, వైసిపి నాయకులు సూరిమిల్లి రాంబాబు, ఒమ్మి రఘురాం పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పట్టుబడిన రేషన్ వాహనంపై దర్యాప్తు

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరంలో సోమవారం రాత్రి పోలీసులకు అందిన సమాచారం మేరకు ప్రభుత్వ రేషన్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు దర్యాప్తు నిమిత్తం పౌరసరఫరాల శాఖకు వాహనాన్ని అప్పగించారు. సీతానగరం ఎంఎస్ఒ అచ్యుత కుమారి ఆదేశాలతో గోకవరం ఎంఎస్ఒ విచారణ చేపట్టారు. 22 బియ్యం బస్తాలు, కేజీ వంతున 30 గోధుమ పిండి ప్యాకెట్లు, 40 పంచదార ప్యాకెట్లు ఉన్నాయని, అకస్మాత్తుగా బంధువులకు ఆరోగ్యం బాగోలేదని రేషన్ వాహనంతో తంటికొండ నుంచి సీతానగరం వచ్చినట్లు డ్రైవర్ వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. స్టాక్ రిజిస్టర్, అమ్ముడైన సరుకులకు లెక్కలు చూస్తున్నామని పౌరసరఫరాల అధికారులు తెలిపారు.

1250 కేజీల రేషన్ బియ్యం సీజ్

ప్రజాశక్తి-అంబాజీపేట

ముక్కామల వెంకటలక్ష్మి బియ్యం దుకాణంలో ఆకస్మిక తనిఖీల్లో భాగంగా మంగళవారం రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్ తనిఖీ నిర్వహించారు. అమలాపురంలో ఏలేశ్వరపు రాధాకృష్ణ రైస్ గోడౌన్,షాపుల్లోనూ తనిఖీ చేశారు. 1,250 కేజీల అక్రమ రేషన్ బియ్యం గుర్తించారు. సిఎస్ డిటి మరియు విఆర్ఒల సమక్షంలో సీజ్ చేసి అంబాజీపేట స్టాక్ పాయింకు తరలించారు. వీరిపై 6ఎ కేసు నమోదు చేశామని తెలిపారు.

అగ్ని ప్రమాదంలో ట్రాక్టర్ దగ్ధం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలం లోని వేంగాయమ్మపురం గ్రామం లో మంగళవారం ట్రాక్టర్ బ్యాటరీ షార్ట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగిందని అగ్ని మాపక అధికారి లక్ష్మణ్ తెలిపారు. చవలం సుబ్బలక్ష్మి కి చెందిన ట్రాక్టర్ ఒక్క సారిగా బ్యాటరీ నుంచి మంటలు వ్యాపించి పాక్షికంగా దగ్ధమైంది అని తెలిపారు. ఈ ప్రమాదం లో రూ. 80వేల నష్టం వాటిల్లినట్లు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న రిటైర్డ్ తహశీల్దార్ గౌరీ నాయుడు

కుల గణనపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ కచేరి పేటలోని సుందరయ్య భవనంలో తోలుబొమ్మలాట కులస్తులకు సమగ్ర కుల గణనపై అవగాహన సదస్సు జరిగినది. ఈ సదస్సుకు రిటైర్డ్ తహశీల్దార్ కె.గౌరీనాయుడు, సామాజిక కార్యకర్త పి.రామకృష్ణ, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు యుఎస్ఎన్.రెడ్డి, సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, తోలుబొమ్మలాట వృత్తి కళాకారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అనపర్తి ఏడుకొండలు, అనపర్తి భీమన్న, తోట బాలకష్ణ, తోలుబొమ్మలాట కుల సంఘ నాయకులు, మహిళలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి బాలబాలాజీ శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ కు మడికి వాసులు ముసునూరి శేష గిరిరావు వెంకట రాజేశ్వరి దంపతులు పెళ్లి రోజు) (ప్రతి ఏటా నవంబర్ -14న) అన్నదానము జరిపించు నిమిత్తం మంగళవారం రూ.25,002 నిత్య అన్నదాన ట్రస్ట్ నకు విరాళంగా ఇచ్చారని ఆలయ సహాయ కమిషనర్ మరియు ఇఒ జి.మాధవి తెలిపారు ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు, గూటం శ్రీనివాస్, అర్చకులు దాత దంపతులకు స్వామివారి చిత్రపటం అందజేశారు.

భీమనపల్లిలో సహకార వారోత్సవాలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

భీమనపల్లిలో 70వ అఖిలభారత సహకార వారోత్సవాల కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సహకార సొసైటీ కార్యాలయం వద్ద స్థానిక సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సహకార పతాకాన్ని సహకార సంఘం డైరెక్టర్ దేవరపల్లి రామ్ గోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సహకార సంఘ సభ్యులు జె.శ్రీనివాసరాజు,వై. నాగేశ్వరరావు, సిఇఒ, పి.దుర్గాప్రసాద్, ఆర్ బి కె సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులకు పండ్ల పంపిణీ

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం కొంకాపల్లి లూయీ అంధుల పాఠశాలలో చిన్నారులకు అమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు లింగోలు పండు పళ్లు అందజేశారు. మంగళవారం అంధుల పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పండు మాట్లాడుతూ జనసేన పార్టీ తరపున లూయీ అంధుల పాఠశాలకు అన్నివేళలా అందుబాటులో ఉంటామని, విద్యార్థులకు విద్యా పరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమకు తెలియజేయాలని పాఠశాల యాజమాన్య సిబ్బంది శ్రీనివాస్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలిశెట్టి బాబులు, నల్లా వెంకటేశ్వరరావు, కరిముళ్ళ బాబా తదితరులు పాల్గొన్నారు.

ఫిర్కియాప్‌తో సామర్థ్యం పెంపు

ప్రజాశక్తి-ఆలమూరు

ఫిర్కియాప్‌లో ఉపాధ్యాయులంతా లాగిన్ అయ్యి తమ బోధన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు సూచించారు. ఆయన అధ్యక్షతన ఆలమూరు విద్యావనరుల శాఖ కార్యాలయంలో ఎంఇఒ-1 శాలెం రాజు, ఎంఇఒ-2 సుబ్బరాజుల ఆధ్వర్యంలో మంగళవారం పలు మండలాల విద్యాశాఖ అధికారులు-2, సిఆర్ఎంటిలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

యానాం వార్తలు

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - యానాం

నిరుపేద కుటుంబాలకు చెందిన 32 ఎకరాల భూమికి సంబంధించి తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఉదయం తెలుగు జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు, మల్లాడి సత్తిబాబు బాధితులతోకలిసి ఆర్ఎఒ మునిస్వామి, సిఐ షణ్ముగంలకు ఫిర్యాదు చేశారు. అనంతరం బాదితులు మాట్లాడుతూ తప్పుడు డాక్యుమెంట్లను సష్టించి ఒఎన్‌జిసి సంస్థ వద్ద కోట్లాది రూపాయలు డబ్బు తీసుకోవాలనుకున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. తమ భూములు మందపాటి బయ్యన్న పశువులకు గడ్డి పెంచుకోవడానికి లీజుకు తీసుకున్నాడన్నారు. అధికారులను మభ్యపెట్టి తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. ఆ భూమిని చమురు సంస్థలకు అమ్ముతున్నట్లుగా సమాచారం వచ్చిందన్నారు. దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాడి భీరాస్వామి,జాన్,గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలల దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు,ప్రైవేటు పాఠశాలలోను మంగళవారం అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యానాం విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎఒ మునిస్వామి పాల్గొన్నారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, ఎడిపిసి కమిటీ ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్థానిక మెట్టకూరు రీజెన్సీ పబ్లిక్ స్కూల్లో బాలల దినోత్సవం సందర్భంగా ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

కులగణనలో పారదర్శకత అవసరం : ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి-కాకినాడ



అఖిల పక్షాల రౌండు టేబుల్‌సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కుల గణనలో పారదర్శకత అవసరమని ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. టిడిపి బిసి విభాగం ఆధ్వర్యంలో బిసిలకు ప్రభుత్వం నమ్మకద్రోహంపై ఐక్య పోరాటం, కుల సంఘాలు, ప్రజాసంఘాలు అఖిల పక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం కాకినాడలోని సూర్యకళా మందిరంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐవి ఈ సందర్భంగా మాట్లాడారు. 1931 తర్వాత దేశంలో బిసి కుల గణన జరగలేదన్నారు. దేశానికి ఆదర్శంగా బీహార్ రాష్ట్రం తొలిసారిగా కుల గణన చేసి ఈ ఏడాది అక్టోబర్ 2న నివేదిక ప్రకటించడం అభినందనీయమన్నారు. అదే విధంగా రాష్ట్రంలోనూ జరగాలన్నారు. మోడీ ప్రభుత్వం మనువాద దక్పథంతో కుల గణనను వ్యతిరేకించడం అన్యాయమన్నారు. వ్యవస్థలో సమూలంగా మార్పులు చేయడం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. నేటికీ సమాజంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు శ్రమ చేసే వర్గంగానే ఉన్నారన్నారు. కుల గణన ద్వారా రాజ్యాంగ పదవుల్లో విద్యా, ఉద్యోగాల్లో వీరికి సామాజిక న్యాయం అందాలన్నారు. ఏపీ రాజకీయాల్లో అధికారమంతా రెండు ఆధిపత్య కులాల చేతుల్లోనే నడుస్తుందన్నారు. బూర్జువా రాజకీయ పార్టీల్లో ఉన్నవాళ్లు ఆ పార్టీ తీసుకునే ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కోలేకపోతున్నారన్నారు. మంత్రులుగా ఉన్నా వాళ్ల చేతుల్లో నిర్ణయాధికారం ఉండడం లేదన్నారు. కొందరికే పదవులు దక్కిన ఆయా సామాజిక వర్గాల వారందరికీ మొత్తంగా మేలు జరగడం లేదన్నారు. అందువలన సామాజిక న్యాయం కోసం వ్యవస్థలో మార్పులు కోసం పోరాటాలని పిలుపునిచ్చారు. వైసిపి పాలనలో రాజకీయ విద్వేషాలు, లా అండ్ ఆర్డర్ తో ప్రజా ఉద్యమాలను అణచివేయడం తప్ప ఏమీ సాధించలేదన్నారు. ఈ కార్యక్రమానికి కాకినాడ సిటీ మాజీ ఎంఎల్‌ఎ వనమాడి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా పలువురు బీసీ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు మాట్లాడారు. జిల్లాకు చెందిన మంత్రి చెల్లుబోయిన వేణు బీసీలకు అండగా ఉండి ఆత్మగౌరవం నింపకపోగా వైసీపీ పెద్దల కాళ్లపై మోకరిల్లడాన్ని వారు తప్పుబట్టారు. బీసీలను తలదించుకునే స్థాయికి వేణు దిగజార్చారన్నారు. తొలుత నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే, మాజీ సిఎం ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి ప్వారపు రామారావు, టిడిపి నాయకులు రెడ్డి సుబ్రహ్మణ్యం, కాకినాడ రామారావు, పెంకే శ్రీనివాస్ బాబా, చప్పిడి వెంకటేశ్వరరావు, గుత్తుల రమణ, నురుకుర్తి వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు తాటిపాక మధు, సిపిఎం నాయకులు పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణను ప్రధాని సమర్థించడం విచారకరం

ప్రజాశక్తి- పిఠాపురం

దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎస్‌సి వర్గీకరణను సమర్థించడం విచారకరమని ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుబ్బల రాజు అన్నారు. మంగళవారం మంగయమ్మరావుపేటలోని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా వెంకట్రావు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. తొలుత అంబేద్కర్, పివి.రావు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజు హాజరై మాట్లాడారు. వర్గీకరణకు చట్టపరమైన అడ్డంకులు తొలగిస్తామని ప్రధాని మాట ఇవ్వడం అంటే దేశ ప్రధానిగా కులతత్వాన్ని ప్రోత్సహించడమేనన్నారు. అశాస్త్రీయమైన, హేతుబద్ధతలేని ఎస్‌సి వర్గీకరణ అంశాన్ని ప్రోత్సహించడం అంటే ఎస్‌సిల ఐక్యతను, అభివృద్ధిని అడ్డుకోవడమేనన్నారు. ఎస్‌సి కులాలను సూక్ష్మ విభజన చేయలేమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం ముగిసిపోయిన ఎస్‌సి వర్గీకరణ అంశాన్ని తిరిగి తెరపైకి తీసుకొచ్చి దళితుల ఐక్యతను దెబ్బతీసంతన్నారు. వర్గీకరణకు ఏ పార్టీ మద్దతు ఇచ్చినా రాష్ట్రంలో 11 శాతంగా ఉన్న మాలలు ఆ ఆ పార్టీని భూస్థాపితం చేస్తామన్నారు. సమావేశంలో మాల మహానాడు నాయకులు ఎం.కృపానందం, తదితరులు పాల్గొన్నారు.

రత్నగిరిపై కార్తీక మాసం ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేశామని దేవస్థానం ఇఒ ఆజాద్ తెలిపారు మంగళవారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కార్తీక మాసంలో 2 లక్షల వరకూ వ్రతాలు జరుగుతాయని అంచనా వేస్తున్నామన్నారు. గతంలో కంటే అదనపు మండపాలు టికెట్ కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టామన్నారు. దర్శనం క్యూలైన్‌లో 1000 వరకు భక్తులు ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. సుమారు 30 లక్షలు ప్రసాదం ప్యాకెట్లు తయారు చేసేందుకు అన్ని ఏర్పాట్లూ చేశామన్నారు. వికలాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. తలనీలాలు శాలలను కొండ దిగున, ు హరిహర సాధన వద్ద ఏర్పాటు చేశామని తెలిపారు. చైర్మన్ రోహిత్‌ని సమన్వయం చేసుకుంటూ తమ సిబ్బందిని అప్రమత్తం అయ్యేలా ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఎక్కడైనా ఇబ్బంది కలిగిన సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకడేది లేదని స్పష్టం చేశారు

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

చట్టాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్‌పి సతీష్ కుమార్ అన్నారు. కాట్రవులపల్లి దళిత కాలనీలో గ్రామస్తులతో అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత గ్రామంలో చిన్నారులతో ఆయన ముచ్చటించారు. పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఎలాంటి సమస్య వచ్చినా పోలీసులను సంప్రదించాలన్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకోకుండా అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 తదితర నెంబర్లకు కాల్ చేయాలన్నారు. ఆయన వెంట డిఎస్‌పి లతా కుమారి, సిఐ బి.సూర్యఅప్పారావు, ఎస్ఐ నాగార్జున రాజు, సిబ్బంది ఉన్నారు.

'వైసిపికి తగిన బుద్ధి చెప్పాలి'

ప్రజాశక్తి -కరప

రానున్న ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి, కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిశీలకులు కుడిపూడి సత్తిబాబు అన్నారు. గురజనాపల్లిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రజా వ్యతిరేక విధనాలను వివరించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కటకంశెట్టి ప్రభాకర్, బుంగా సింహాద్రి, గుల్లిపల్లి శ్రీనివాసరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు చంద్రశేఖర్ ఎంపిక

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

జాతీయ స్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు మూలపేట విద్యార్థి బొడ్డు చంద్రశేఖర్ ఎంపికయ్యాడని హెచ్ఎం ఎం.హరిబాబు తెలిపారు. ఇటీవల పిఠాపురంలో నిర్వహించిన అండర్-19 సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో ప్రతిభ కనబర్చడంతో చంద్రశేఖర్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడన్నారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రం రాయపూర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో చంద్రశేఖర్ పాల్గొంటాడని తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ను ఎంపిటిసి సభ్యులు అడ్డాల పాప, లోవ కుమారి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

బాసుదేవ ఆచార్య మృతికి సిఐటియు నివాళి

ప్రజాశక్తి - కాకినాడ

మాజీ ఎంపీ బాసుదేవ ఆచార్య మృతికి సిఐటియు ఘనంగా నివాళులర్పించింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. బాసుదేవ ఆచార్య తొమ్మిది సార్లు బెంగాల్లో బంకురా నియోజకవర్గం నుంచి ఎంపిగా ఎన్నికయ్యారని తెలిపింది. 2004 నుంచి 2014వరకు సిపిఎం పార్లమెంటరీ పార్టీ నాయకులుగా వ్యవహరించారని పేర్కొంది. విశాఖలో బిహెచ్‌ఐవి ప్రయివేటీకరణ కాకుండా నివారించడంలో ఆయన ముఖ్యభూమిక పోషించారని గుర్తు చేసింది. రైల్వే ఉద్యోగుల నాయకునిగా, కోల్ వర్కర్స్ నాయకులుగానూ, అఖిల భారత ఎస్ఐసి ఏజెంట్స్ నాయకునిగానూ, పలు సంఘాలకు ప్రత్యక్షంగా బాధ్యతలు నిర్వహించారని తెలిపింది. ఆయన మృతి తీరని లోటు అని, ఆయన కుటుంబానికి సంతాపం ప్రకటించింది.

ప్రకృతి వైపరీత్యాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - కాకినాడ

ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో సరైన అవగాహన, అప్రమత్తతతో తీసుకునే చర్యలే తీవ్ర నష్టాలను నివారిస్తాయని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు పేర్కొన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు వైడీ రామారావు అధ్యక్షతన మంగళవారం ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో తీసుకోవలసిన చర్యలపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో కమిషనర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులు జీన్‌హెన్రీడ్యూనాల్డ్, మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ వైడీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

భవిత విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో 12 మంది వికలాంగ విద్యార్థుళకు మంగళవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎంఇఒలు ప్రభాకర్ శర్మ, కెవివి.చౌదరి అధ్యక్షతన జరిగిన సభలో మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసిమంగతాయారు, కౌన్సిలర్ తాటికొండ వెంకటలక్ష్మి చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎంఎల్.శివజ్యోతి, సిబ్బంది బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, బి.ఆనందరావు పాల్గొన్నారు.

డయల్ యువర్ కలెక్టర్‌కు 7 ఫిర్యాదులు

ప్రజాశక్తి - కాకినాడ

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం 10:30 గంటల నుంచి 11.30 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాల్లో వివిధ ప్రాంతాల నుంచి ఏడుగురు వివిధ సమ్యలపై ఆమెకు ఫిర్యాదు చేశారు. ఫోను ద్వారా తెలియజేసిన సమస్యలను గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కె.శ్రీధర్‌రెడ్డి, వివిధ సెక్షన్ల అధికారులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 84 మంది ఎంపిక

ప్రజాశక్తి-అమలాపురం



జాబ్‌మేళాలో ఎంపికైన విద్యార్థులు

స్థానిక వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల్లో నిర్వహించిన మెగా జాబ్ మేళా లో 84 మంది ఎంపికయ్యారని మంగళ వారం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవిఆర్ఎన్. నరసింహ రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు వికాస ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించారన్నారు. సుమారు 220 మందిని ఇంటర్వ్యూ చేయగా 84 మందిని ఎంపిక చేశారన్నారు. వీరందరికి వార్షిక వేతనం రూ.2.4లక్షలని, అపాయి మెంట్ ఆర్డర్ అందజేశారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె.మనోహర్, వికాస కో-డైరెక్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SUJATA SUVARNA KUMAR KALLAPALLI** (New Name), W/o. SUVARNA KUMAR KALLAPALLI, R/O. D.No.62-11-15, Siddhardha Nagar, Rajamahendravaram,East Godavari Dist. A.P.,India. I have changed My Name from **SUJATA RAVANA PANDERI** (Old Name) to **SUJATA SUVARNA KUMAR KALLAPALLI** (New Name), Hence here After all documents & correspondence will be continue with My New Name **SUJATA SUVARNA KUMAR KALLAPALLI** for all future purposes,vide Affidavit Dt.13-11-2023.

ఎస్‌విలో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి - తుని



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

పట్టణంలో ఎస్‌వి జూనియర్, డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు విద్యాసంస్థల కరస్పాండెంట్ సిహెచ్‌వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ నృత్యాలు, విచిత్ర వేషధారణలతో విద్యార్థులు అలరించారు. చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందించారు. కరెస్పాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్‌పి.రాజు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆట స్థలం అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

ఎంఎస్ఎన్ చారిటీస్ ఆటస్థలాన్ని అభివృద్ధి చేయాలని చార్టీస్ చైర్మన్ మల్లాడి కార్తీక్‌నాయర్ కోరారు. విద్యార్థులు, పిఎంసిలతో కలిసి ఆయన మీడియాతో మంగళవారం మాట్లాడారు. గత ఐదేళ్లుగా పాఠశాల, కళాశాల వెళ్లే రహదారి, ఆట స్థలం నీటిలో మునిగి పిల్లలకు ఇబ్బందికరంగా ఉండేదన్నారు. పిఎంసి కోరికపై స్పందించిన ఎంఎల్‌ఎ చంద్రశేఖర్ రెడ్డి రూ.50 లక్షలతో రహదారిని నిర్మించారన్నారు. అలాగే ఎంఎల్‌ఎ కల్పించుకుని ఆటస్థలాన్ని అభివృద్ధికి సహకరించాలని కోరారు.

రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్, గండేపల్లి



మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి సతీష్ కుమార్

గడిచిన పది నెలల్లో 22 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గాయని ఎస్‌పి సతీష్‌కుమార్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం జగ్గంపేట పోలీస్‌స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. పెండింగ్ కేసులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. అలాగే గండేపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించి లోపాలను సరిదిద్దాలని సూచించారు. హైవేలో ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి చర్యలు తీసుకోవడంతో కొంత వరకూ ప్రమాదాలను అరికట్టగలిగామని ఎస్‌పి తెలిపారు. గంజాయి, పశువుల రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. త్వరలో గండేపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట పెద్దాపురం డిఎస్‌పి లతాకుమారి, సిఐ సూర్యఅప్పారావు, ఎస్ఐలు నాగార్జునరాజు, గణేష్‌కుమార్ ఉన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 418/2019

Between:
M/s. Syndicate Bank, Innespeta Main Branch, Rep. by its Chief Manager, Rajamahendravaram ***...Plaintiff***
AND
D-1: Bora Gurunadham, S/o. Appalaswamy, Hindu, aged 53 years, Employment in P.W.I. Engineering, SC Railways, D.No. 3-21-3, Adarsh nagar, Rajahmundry.
D-2: Dulam Venkata Ramana, S/o. Venkateswara Rao, Hindu, aged 58 years, RPF Head Constable, 9-8-15, Chenchupeta, Tenani, Tenali Municipality.
...1-2 Defendants

పై నంబరు దావాలో 1, 2 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 16-11-2023 సంగరం తేదీ ఉదయం 10.30 నిగలకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి **జి.వి.రామలక్ష్మి**
02-11-2023 అడ్వకేట్స్, రాజమండ్రి

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా కోర్టు : కాకినాడ
O.S. No. 31/2022 మరియు **I.A. No. 375/2022**

Between:
బొడ్డు పరమేశ్వరరావు ...పిటీషనర్ / ప్లయింటిఫ్
మరియు
రాయవరపు జయదేవమణి, వగైరాలు ...రెస్పాండెంట్లు

To,
R_3 : ముత్తింటి బాపయ్యనాయుడు,
S/o. గణిరాజు, డో.నెం. 2-51-1/ఎ,
100 బిల్డింగ్స్ సెంటర్, కాకినాడ. ...3వ రెస్పాండెంట్

పై నెంబర్ దావాలో మిమ్ముల్ని పార్టీగా చేర్చమనే I.A. 375/2022 పిటీషన్‌లో మీరు 3వ రెస్పాండెంట్ అయివున్నారు. మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబర్ పిటీషన్ **ది. 11-12-2023సంగ తేదీన** వాయిదా అయివున్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10-30 నిగలకు** హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
డో.నెం. 12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
కాకినాడ. ఫోన్ : 0884-2367503
ది.14-11-2023 సెల్ : 98483 14081

IN THE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: KAKINADA
O.S. No. 998 of 2022

Between :
Smt. BODIREDLA RAMALAKSHMI ...Plaintiff
and
1) KEERTI MANIKYA LATHA
2) KEERTI SAI RAJESH
3) KEERTI PREETHI SHIRISH ...Defendants

To,
1) Keerti Manikya Latha,
W/o. Keerti Venkateswara Rao (Late), D.No. 46-8-15, Revenue Street, Jagannaickpur, Kakinada, Kakinada District.
2) Keerti Preethi Shirish,
D/o. Keerti Venkateswara Rao (Late), D.No. 46-8-15, Revenue Street, Jagannaickpur, Kakinada, Kakinada District.
3) Keerti Sai Rajesh,
S/o. Keerti Venkateswara Rao (Late), D.No. 46-8-15, Revenue Street, Jagannaickpur, Kakinada, Kakinada District.

పై నెంబర్ దావా గ్రంథం నందు ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టువారు నుండి సమన్లు పంపించిననూ పుచ్చుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున సదరు ప్రతివాదులు అయిన మీరు **ది. 04-12-2023వ తేదీన ఉదయం గం. 10-30 నిగలకు** పైన ఉదహరించిన శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న శ్రీ కోర్టు వారికి తెలియపరుచుకోవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమునందు విచారించి తీర్మానము చేయుదురు అని యిందుమూలముగా తెలియజేయడమైనది.
పలివెల వెంకటేశ్వరరావు, B.Com., B.L.,
అడ్వకేట్, డో.నెం. 1-12-5, మిలిటరీ రోడ్, భానుగుడి జంక్షన్ దగ్గర, కాకినాడ.
కాకినాడ. ది.14-11-2023 సెల్: 98488 48152

IN THE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: KAKINADA
E.A. 22 of 2023; O.S. 147 of 2022

Between :
Smt. KAKARAPALLI SRINIVAS ...Decree Holder / Plaintiff
and
1) PAKA HARSHIL
2) PAKA JASIMITHA ...Judgement Debtors / Defendants

To,
1) Paka Harshil Paka,
S/o. Paka Dora Babu (Late), Flat No.101, Padmavathi Residency, Opp. Akhil Junior College, Near Mother Teresa Statue, Santhinagar, Kakinada - 533 003, East Godavari District, A.P.
2) Paka Jasimitha,
S/o. Paka Dora Babu (Late), Flat No.101, Padmavathi Residency, Opp. Akhil Junior College, Near Mother Teresa Statue, Santhinagar, Kakinada - 533 003, East Godavari District, A.P.

పై నెంబర్ దావా గ్రంథం నందు ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టువారు నుండి సమన్లు పంపించిననూ పుచ్చుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున సదరు ప్రతివాదులు అయిన మీరు **ది. 08-12-2023వ తేదీన ఉదయం గం. 10-30 నిగలకు** పైన ఉదహరించిన శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న శ్రీ కోర్టు వారికి తెలియపరుచుకోవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమునందు విచారించి తీర్మానము చేయుదురు అని యిందుమూలముగా తెలియజేయడమైనది.
పలివెల వెంకటేశ్వరరావు, B.Com., B.L.,
అడ్వకేట్, డో.నెం. 1-12-5, మిలిటరీ రోడ్, భానుగుడి జంక్షన్ దగ్గర, కాకినాడ.
కాకినాడ. ది.14-11-2023 సెల్: 98488 48152

మహారాజశ్రీ 13వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో : గాజువాక
M.O.P. 921 / 2022

బిట్వీన్:
నాగమల్లి శ్రీదేవి వగైరాలు . . . పిటిషనర్లు
అండ్:
కాళ్ళ రాజుబాబు వగైరాలు . . . రెస్పాండెంట్లు
నోటీసు
టు:
రెస్పాండెంటు నెం.2:
ఖర్జూరపు ఈశ్వరరావు,
తండ్రి సత్యనారాయణ, డో.నెం.4-4/1
కొత్తపేట, కాజులూరు మండలం,
తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు కేసులో నష్టపరిహారం రాబట్టుటకోరి పిటిషనర్లు మీ పై కేసు వేసినారు. కాగా పైకేసులో కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **తేది:20-12-2023కి** వాయిదా వేసియున్నారు. కావున పై దినమున మీరు **ఉదయం గం.10-30 నిగలకు** స్వయంగా గానీ లేదా వకీలుగారి ద్వారా గాని పై తెలిపిన కోర్టులో హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేనియెడల పై పిటిషన్‌లో మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి శ్రీ కోర్టువారు మీ పరోక్షమందు తీర్మాణించెదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఆదేశాల మేరకు)
పి.లక్ష్మణరావు,
బి.డి.వి.ప్రసాద్, న్యాయవాదులు,
విశాఖపట్నం. సెల్: 9440633565

మహారాజశ్రీ IX అడిషినల్ జిల్లా జడ్జి వారి కోర్టు, కొవ్వూరు
I.A. No. 1226/2023
O.S. No. 8/2015

Between:
M/s. నవభారత్ లిమిటెడ్ జంగారెడ్డిగూడెం Rep. by its Authorised Person, (Chief Operating Officer) శ్రీ వంకిన నాగ శ్రీనివాస ప్రసాదు. ***...Petitioner/ Plaintiff***
1) శ్రీ మారిన విద్యాసాగర పాపాజిరావు (died)
2) Axis bank, రాజమండ్రి Rep. by its బ్రాంచ్ మేనేజర్
3) శ్రీమతి చిట్టూరి సుధారాణి
4) శ్రీ మారిన లలితరాజ్
...Respondents/ Proposed Legal Hairs of Ist Respondent/ Ist Defendant

To:
R-4: మారిన లలితరాజ్, S/o. లేటు విద్యా సాగర పాపాజిరావు, C/o. చిట్టూరి సూర్యనారాయణమూర్తి, మేల్, హిందు, R/o. ఫ్లాట్ నెం.1, డో.నెం. 47-2-1, గాంధీపురం, రాజమహేంద్రవరం.

ప్రకటన
పై నెంబరు దావా గ్రంథములో మొదటి ప్రతివాది చనిపోయినందున వారసులుగా మిమ్మల్ని చేర్చుటలో జరిగిన Abatement జాప్యంను మన్నించుమని కోరుతూ దాఖలు చేసిన పై నెంబరు పిటీషనులో 4వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా, రిజిష్టర్ పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనకుండా బుద్ధిపూర్వకంగా Avoid చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకాము Substitute సర్వీసు ద్వారా పై పిటీషను I.A. No. 1226/2023 in O.S. No. 8/2015 లో మీ హాజరు నిమిత్తం **ది. 28-11-2023వ తేదీకు వాయిదా** వున్నదని మీకు యిందుమూలముగా తెలియజేయడమైనది. కావున పై నెంబరు పిటీషనులో మీకు ఏమైనా ఆక్షేపణలున్న యెడల పై కోర్టులో పై తేదీన **ఉదయం 10.30 నిగల లగాయితు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు శ్రీ కోర్టు వారు తీర్మానించుదురని యిందు మూలముగా తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
శ్రీ సిహెచ్.వెంకటేశ్వరరావు
శ్రీ ఎస్.సుబ్బారావు
కొవ్వూరు పిటీషనరు తరుపు అడ్వకేట్స్
11-11-23 కొవ్వూరు

మహారాజశ్రీ IX అడిషినల్ జిల్లా జడ్జి వారి కోర్టు, కొవ్వూరు
I.A. No. 1225/2023
O.S. No. 8/2015

Between:
M/s. నవభారత్ లిమిటెడ్ జంగారెడ్డిగూడెం Rep. by its Authorised Person, (Chief Operating Officer) శ్రీ వంకిన నాగ శ్రీనివాస ప్రసాదు. ***...Petitioner/ Plaintiff***
1) శ్రీ మారిన విద్యాసాగర పాపాజిరావు (died)
2) Axis bank, రాజమండ్రి Rep. by its బ్రాంచ్ మేనేజర్
3) శ్రీమతి చిట్టూరి సుధారాణి
4) శ్రీ మారిన లలితరాజ్
...Respondents/ Proposed Legal Hairs of Ist Respondent/ Ist Defendant

To:
R-4: మారిన లలితరాజ్, S/o. లేటు విద్యా సాగర పాపాజిరావు, C/o. చిట్టూరి సూర్యనారాయణమూర్తి, మేల్, హిందు, R/o. ఫ్లాట్ నెం.1, డో.నెం. 47-2-1, చిట్టూరి మేనేషన్స్, గాంధీపురం, రాజమహేంద్రవరం.

ప్రకటన
పై నెంబరు దావా గ్రంథములో మొదటి ప్రతివాది చనిపోయినందున వారసులుగా మిమ్మల్ని చేర్చుటకు జరిగిన 1832 రోజుల జాప్యమును మన్నించుమని కోరుతూ దాఖలు చేసిన పై నెంబరు పిటీషనులో 4వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా, రిజిష్టర్ పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనకుండా బుద్ధిపూర్వకంగా Avoid చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకాము Substitute సర్వీసు ద్వారా పై పిటీషను I.A. No. 1225/2023 in O.S. No. 8/2015 లో మీ హాజరు నిమిత్తం **ది. 28-11-2023వ తేదీకు వాయిదా** వున్నదని మీకు యిందుమూలముగా తెలియజేయడమైనది. కావున పై నెంబరు పిటీషనులో మీకు ఏమైనా ఆక్షేపణలున్న యెడల పై కోర్టులో పై తేదీన **ఉదయం 10.30 నిగల లగాయితు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు శ్రీ కోర్టు వారు తీర్మానించుదురని యిందు మూలముగా తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
శ్రీ సిహెచ్.వెంకటేశ్వరరావు
శ్రీ ఎస్.సుబ్బారావు
కొవ్వూరు పిటీషనరు తరుపు అడ్వకేట్స్
11-11-23 కొవ్వూరు

మహారాజశ్రీ IX అడిషినల్ జిల్లా జడ్జి వారి కోర్టు, కొవ్వూరు
I.A. No. 1227/2023
O.S. No. 8/2015

Between:
M/s. నవభారత్ లిమిటెడ్ జంగారెడ్డిగూడెం Rep. by its Authorised Person, (Chief Operating Officer) శ్రీ వంకిన నాగ శ్రీనివాస ప్రసాదు. ***...Petitioner/ Plaintiff***
1) శ్రీ మారిన విద్యాసాగర పాపాజిరావు (died)
2) Axis bank, రాజమండ్రి Rep. by its బ్రాంచ్ మేనేజర్
3) శ్రీమతి చిట్టూరి సుధారాణి
4) శ్రీ మారిన లలితరాజ్
...Respondents/ Proposed Legal Hairs of Ist Respondent/ Ist Defendant

To:
R-4: మారిన లలితరాజ్, S/o. లేటు విద్యా సాగర పాపాజిరావు, C/o. చిట్టూరి సూర్యనారాయణమూర్తి, మేల్, హిందు, R/o. ఫ్లాట్ నెం.1, డో.నెం. 47-2-1, చిట్టూరి మేనేషన్స్, గాంధీపురం, రాజమహేంద్రవరం.

ప్రకటన
పై నెంబరు దావా గ్రంథములో మొదటి ప్రతివాది చనిపోయినందున వారసులుగా మిమ్మల్ని చేర్చుమని కోరుతూ దాఖలు చేసిన పై నెంబరు పిటీషనులో 4వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా, రిజిష్టర్ పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనకుండా బుద్ధిపూర్వకంగా Avoid చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకాము Substitute సర్వీసు ద్వారా పై పిటీషను I.A. No. 1227/2023 in O.S. No. 8/2015 లో మీ హాజరు నిమిత్తం **ది. 28-11-2023వ తేదీకు వాయిదా** వున్నదని మీకు యిందుమూలముగా తెలియజేయడమైనది. కావున పై నెంబరు పిటీషనులో మీకు ఏమైనా ఆక్షేపణలున్న యెడల పై కోర్టులో పై తేదీన **ఉదయం 10.30 నిగల లగాయితు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు శ్రీ కోర్టు వారు తీర్మానించుదురని యిందు మూలముగా తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
శ్రీ సిహెచ్.వెంకటేశ్వరరావు
శ్రీ ఎస్.సుబ్బారావు
కొవ్వూరు పిటీషనరు తరుపు అడ్వకేట్స్
11-11-23 కొవ్వూరు